RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,
సంపుటి: 16 | సంచిక: 23 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | ఆదివారం 26-4-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి
TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
The Voice of Telangana
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292




## కవిత పార్టీపేరు
# టీఆర్ఎస్
### - తెలంగాణ రాష్ట్ర సేన






- టీఆర్ఎస్ పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన కవిత
- బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయిందన్న ఆరోపణ
- కేసీఆర్ మారిపోయారని, ఆయన మన మనిషి కాదంటూ తీవ్ర విమర్శలు
- సామాజిక తెలంగాణే లక్ష్యమని, రెండేళ్లలో అధికారంలోకి వస్తామని ధీమా
- తప్పకుండా తెలంగాణకు ముఖ్యమంత్రిని అవుతానని స్పష్టం చేసిన కవిత

**హైదరాబాద్** తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడు పోసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీని ప్రకటించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన సభలో కవిత కొత్త పార్టీ పేరు , జెండాను ఆవిష్కరించారు. కొత్త పార్టీ పేరు తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) అని ప్రకటించారు. పసుపు, ఆకుపచ్చ, నీలం రంగుతో కూడిన జెండాను ఆవిష్కరించారు. మధ్యలో తెలంగాణ మ్యాప్, దానిపై టీఆర్ఎస్ అనే అక్షరాలతో పార్టీ జెండాను రూపొందించారు. అనంతరం ప్రసంగించిన కవిత పార్టీ ఏర్పాటుకు దారితీసిన అంశాలను వెల్లడించారు. తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ కోల్పోవటంతోనే తాను తెలంగాణ రాష్ట్ర సేన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.'ఇది నా జీవితంలో మర్చిపోలేని రోజు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణ వచ్చి 12 ఏళ్లైనా మన కలలు పూర్తిగా నెరవేరలేదు. ఉద్యమ నేత కేసీఆర్ గారి అభివృద్ధి రథం గాడి తప్పింది. గతంలో కొన్ని తప్పులు జరిగాయి. ఆ తప్పుల్లో నేనూ భాగంగా ఉన్నా. తప్పుకి ఇప్పుడు క్షమాపణ చెబుతున్నా. తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నా. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయింది. అందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నేను తెలంగాణలోని మూడున్నర కోట్ల మందికి అమ్మగా పరిణితి చెందాలని అనుకుంటున్నా. అమ్మతనంతో పరిపాలన జరిగినప్పుడే రాష్ట్రం ముందుకుపోతుంది. ప్రజల కష్టాలు తీరుతాయి.సామాజిక తెలంగాణే లక్ష్యంగా ముందుకు వెళ్తాం. తెలంగాణలో ఏం జరుగుతుందో అర్థం చేసుకోండి. బీజేపీ అనే పార్టీకి తెలంగాణ ఏర్పాటు ఇష్టం లేదు. ఇక బీఆర్ఎస్ నీళ్లు, నిధులు, నియామకాలను గాలి కొదిలేసింది. ఆనాడు టీఆర్ఎస్ కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు ఇప్పుడు కేసీఆర్ వేరు. ఇప్పుడున్న కేసీఆర్ మారిన మనిషి, మర మనిషి, మన మనిషి కాదు. ప్రజలకు కష్టం వస్తే కేసీఆర్ రావటం లేదు. గుంట నక్కల చేతుల్లో ఖైదీ అయిన వ్యక్తి కేసీఆర్. అధికారం ముందు మమకారం తగ్గిందా.? కేసీఆర్ గారు రాజకీయ పరిణితి లేకుండా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో కర్కోటకుడి పాలన నడుస్తుంటే కేసీఆర్ పట్టించుకోవటం లేదు. అందుకోసమే నేను ఈ నిర్ణయం తీసుకున్నా. కేసీఆర్ మారుతారేమోనని వేచి చూసినా మారలేదు. నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసి మంచే చేశారు. ఆ పార్టీలో ఉండి నేను గట్టిగా పోరాడలేకపోయా. ఇప్పుడు నా రాష్ట్రం కోసం పోరాడుతా. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని చెబితే నన్ను పక్కన పడేసి పందికొక్కులను పక్కన పెట్టుకున్నారు. ఇది ప్రారంభం మాత్రమే ఇన్ ఫ్రంట్ దెరీజ్ క్రొకోడైల్ ఫెస్టివల్. ఇప్పుడు మనమే ప్రతిపక్షం అవుతాం రెండేళ్ల తర్వాత అధికారంలోకి వస్తాం.' అని కవిత వెల్లడించారు.అంతకు ముందు బంజారాహిల్స్‌లోని నివాసంలో కవిత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. సర్వమత ప్రార్థనల తర్వాత కవిత తన భర్త, కుటుంబసభ్యుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బంజారాహిల్స్ నివాసం నుంచి ర్యాలీగా బయలుదేరిన కవిత పార్టీ శ్రేణులతో కలిసి అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని నివాళులర్పించారు.

2లో..

## ఇరాన్‌తో చర్చల కోసం
# పాకిస్థాన్ వెళ్లొద్దు
### - అమెరికా బృందానికి ట్రంప్ ఆదేశం



**న్యూయార్క్** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌తో చర్చల నిమిత్తం తమ ప్రతినిధుల బృందం పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌కు వెళ్లాల్సి ఉండగా, ఆ పర్యటనను రద్దు చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. చర్చల కోసం అంత దూరం ప్రయాణించడం సమయం వృథా అని, వాళ్లు మాట్లాడాలనుకుంటే ఫోన్ చేస్తే సరిపోతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. "ఇరాన్‌తో సమావేశం కోసం ఇస్లామాబాద్ వెళుతున్న నా ప్రతినిధుల పర్యటనను ఇప్పుడే రద్దు చేశాను. ప్రయాణంతో సమయం వృథా అవుతుంది. పైగా, ఇరాన్ నాయకత్వంలో తీవ్ర గందరగోళం, అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయి. ఎవరి చేతిలో అధికారం ఉందో వారికే తెలియదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, అమెరికా ప్రతినిధులతో నేరుగా సమావేశమయ్యే ప్రణాళిక ఏదీ లేదని ఇరాన్ ముందుగానే స్పష్టం చేసింది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతోనే తమ అభిప్రాయాలు తెలియజేస్తామని చెప్పింది. ఈ ప్రకటన తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చి

2లో..

## ఒరిజినల్ ఎప్పటికీ
# ఒరిజినలే
### - కవిత కొత్త టీఆర్ఎస్‌పై బీఆర్ఎస్ సెటైర్!




**హైదరాబాద్** తెలంగాణలో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించిన నేపథ్యంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' అని పేరు పెట్టడంపై బీఆర్ఎస్ పార్టీ వ్యంగ్యంగా స్పందించింది. ఈ మేరకు బీఆర్ఎస్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఓ సెటైరికల్ పోస్టు పెట్టింది. కోల్‌గేట్ టూత్‌పేస్ట్, బిస్లేరీ వాటర్ బాటిల్‌కు సంబంధించి ఒరిజినల్, నకిలీ ఉత్పత్తుల ఫొటోలను పక్కపక్కనే జోడించింది. దీనికి "ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే!" అనే క్యాప్షన్‌ను జత చేసింది.
కవిత తన పార్టీకి టీఆర్ఎస్ అని పేరు పెట్టుకున్నప్పటికీ, తామే అసలైన పార్టీ అని బీఆర్ఎస్ ఈ పోస్టు ద్వారా పరోక్షంగా స్పష్టం చేసింది. తమ పార్టీ బ్రాండ్‌కే ప్రజల్లో ఆదరణ ఉంటుందని, కొత్తగా వచ్చిన పార్టీకి కాదని చెప్పకనే చెప్పింది. రాష్ట్రంలో అసలైన తెలంగాణ వాద పార్టీ తమదేనని చాటుకునే ప్రయత్నం చేసింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, 'తెలంగాణ రాష్ట్ర సేన' పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నుంచి ఈ స్పందన వచ్చింది. దీంతో టీఆర్ఎస్ పేరు చుట్టూ తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి.

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్
### - ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు గవర్నర్ ఆమోదం



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర కేబినెట్ నామినేట్ చేసిన ఇద్దరు ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపారు. దీంతో ప్రొఫెసర్ కోదండరామ్, మంత్రి అజారుద్దీన్ ఎమ్మెల్సీలుగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. గత ఏడాది ఆగస్టు 30న పంపిన ఈ ఫైల్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండటంతో ప్రభుత్వంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా లోక్ భవన్‌కు వెళ్లి గవర్నర్‌తో చర్చలు జరపడంతో ఈ ప్రతిష్టంభనకు తెరపడింది.

2లో..

# శ్రీహరికోటకు విక్రం-1 ఆర్బిటల్ రాకెట్
### - జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్




**హైదరాబాద్** ప్రముఖ ఎరోస్పేస్ సంస్థ స్కైరూట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన విక్రం-1 ఆర్బిటల్ రాకెట్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి అంతరిక్షం పేరుతో స్కైరూట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు, స్కైరూట్ సంస్థ ప్రతినిధుల సమక్షంలో శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ఉన్న ప్రయోగశాలకు తరలించే విక్రం-1 రాకెట్‌ను జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్ మామిడిపల్లిలోని జీఎంఆర్ ఏరోస్పేస్ -- ఇండస్ట్రియల్ పార్క్‌లో నెలకొల్పిన స్కైరూట్‌కు చెందిన మాక్స్-క్యూ డిజైన్ ఫెసిలిటీలో విక్రం-1 రాకెట్‌ను రూపొందించారు. దేశ అంతరిక్ష పరిశోధనలో ప్రైవేటు రంగంలో రూపొందించి అభివృద్ధి చేసిన మొట్టమొదటి రాకెట్ ఇదే కావడం గమనార్హం. సీఎం రేవంత్ రెడ్డి స్కైరూట్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై విక్రం-1 ఆర్బిటల్ రాకెట్ వివరాలను తెలుసుకుని వారితో మాట్లాడారు. అనంతరం స్కైరూట్ ఫెసిలిటీ సెంటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్కైరూట్ బృందాన్ని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఏరోస్పేస్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవాలన్న తెలంగాణ లక్ష్య సాధనలో ఇదొక కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఈ రాకెట్‌ను పూర్తిగా

2లో..

## తెలంగాణలో భారీగా
# ఐఏఎస్ అధికారుల బదిలీలు
### - 13 మందికి స్థానచలనం




**హైదరాబాద్** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులు చేపట్టింది. ఈ మేరకు భారీ స్థాయిలో 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న దాసరి హరిచందన సహా పలువురు సీనియర్ అధికారులు,

2లో..

# మోదీ, మమత ఇద్దరూ ఒక్కటే
### - వారు ధనవంతులకే సాయం చేస్తారన్న రాహుల్ గాంధీ



**కోల్కతా** దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం జరుగుతోందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఒకవైపు కాంగ్రెస్ ఐకమత్యం, సోదరభావం ఉంటే, మరోవైపు బీజేపీ విద్వేషం ఉందన్నారు. బంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో

2లో..

# పోషణ పక్వాడాపై ప్రజలకు అవగాహన



మేడ్చల్ (తెలంగాణ వాణి) ఐసీడీఎస్ అల్వాల్ ప్రాజెక్ట్ మల్లాపూర్ సెక్టర్ హౌసింగ్ బోర్డ్ పరిధిలోని రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో సి.డి.పి.ఓ స్వాతి ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టీజీఎస్‌సీపీసీఆర్ సభ్యురాలు సరిత గోగుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీ.డీ.పీ.ఓ స్వాతి సూపర్వైజర్లు ఆమెను ఆహ్వానించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పిల్లల పోషణ, ఆరోగ్యం, మరియు తల్లుల అవగాహనపై సరిత గోగుల విలువైన సూచనలు అందించారు. అదేవిధంగా కార్యక్రమంలో భాగంగా సీమంతాలు అన్నప్రాసన అక్షరాభ్యాసం గ్రాడ్యుయేషన్ డే వంటి ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి పోషకాహారం ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు బాలింతలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జన సమితి అధినేత ఎమ్మెల్సీ కోదండరాంకు శుభాకాంక్షలు తెలిపిన చుక్క గంగారెడ్డి

**- గవర్నర్ కు, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు**



**జగిత్యాల /బుగ్గారం: 25 ఏప్రిల్ (తెలంగాణ వాణి విలేకరి)** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం నివాసి అయినటువంటి చుక్క గంగారెడ్డి ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్టు బుగ్గార మండల విడిసి అధ్యక్షులుగా పనిచేస్తున్నటువంటి వ్యక్తి ఈ రోజు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాల రథ సారధిగా పని చేసిన ప్రొఫెసర్ యం.కోదండరాం ఎమ్మెల్సీ గా నియామకం అయిన సందర్భంగా తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు, కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి లు శనివారం రోజున జన సమితి పార్టీ అధినేత కోదండరాం ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్సీగా ప్రో.కోదండరాం నియామకానికి ప్రతిపాదనలు పంపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, ఆమోదం తెలిపిన రాష్ట్ర గవర్నర్ కు కూడ కృతజ్ఞతలు తెలిపారు.

## తెల్లాపూర్--కొల్లూరు ప్రాంతంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహణ







రామచంద్రపురం (తెలంగాణ వాణి ప్రతినిధి) తెల్లాపూర్--కొల్లూరు ప్రాంతంలో హిందూ సమ్మేళనం సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమం 25-04-2026 శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై విజయవంతంగా కొనసాగింది. కార్యక్రమంలో భాగంగా ఉదయం 9:15 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించగా, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా 11:15 గంటలకు నిర్వహించిన ప్రధాన కార్యక్రమం విశేషంగా నిలిచింది.ఈ వేడుకలు వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో (బీరప్ప స్వామి ఆలయం) నిర్వహించబడడం విశేషం. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాధా మనోహర్ దాస్ స్వామీజీ, దేవిక రెడ్డి గారు (సామాజిక కార్యకర్త), ఓం ప్రకాష్ జీ హాజరై ఆధ్యాత్మిక సందేశాలు అందించారు.తెల్లాపూర్ ప్రముఖులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ సమ్మేళనం ద్వారా హిందూ ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## సీఎం ను మర్యాదపూర్వకంగ కలిసిన ప్రభుత్వ విప్



నకిరేకల్ ( తెలంగాణ వాణి) నకిరేకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ వేముల వీరేశం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని విన్నపించారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

# జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

**- ఎన్యుజె (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాల పిలుపు**

**- హైదరాబాద్ వేదికగా రెండ్రోజుల సదస్సు విజయవంతం**

**- తెలంగాణ రైజింగ్'పై జాతీయ ప్రతినిధులకు వివరణ.**



**హైదరాబాద్:ఏప్రిల్ 25 (తెలంగాణ వాణి ప్రతినిది)** దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లు,వారి సంక్షేమమే ధ్యేయంగా నేషనల్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. సంస్థ జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ రెండ్రోజుల సదస్సులో జర్నలిస్టుల భద్రత,హక్కుల సాధనపై కీలక తీర్మానాలు చేశారు.తొలిరోజు: శ్రామిక జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం -- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సమావేశాల మొదటి రోజు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ గమనాన్ని నిర్దేశించే జర్నలిస్టులను కూడా కార్మిక సంక్షేమ పరిధిలోకి తీసుకువచ్చి,వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా వంటి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

### ప్రజాస్వామ్య రక్షణలో జర్నలిస్టుల పాత్ర- ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య

రెండవ రోజు సమావేశాలకు తెలంగాణ ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై శ్రీకారం చుట్టారు.పాలకులకు, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్రను ఆయన కొనియాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో పోరాడాల్సిన అవసరం ఉందని,అందుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని స్పష్టం చేశారు.తెలంగాణ రైజింగ్: అభివృద్ధి పథంలో నవ రాష్ట్రం ఈ సమావేశాలలో ప్రధాన ఆకర్షణగా "తెలంగాణ రైజింగ్"అంశం నిలిచింది.ఈ సెషన్‌లో హాజరైన ప్రభుత్వ ప్రతినిధులు,వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన జాతీయ స్థాయి జర్నలిస్టులకు తెలంగాణ అభివృద్ధి నమూనాను సమగ్రంగా వివరించారు.

### కీలక తీర్మానాలు

సమాస్థ జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ మాట్లాడుతూ.. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు 'జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్'ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతన బోర్డుల ఏర్పాటు, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు గుర్తింపు వంటి అంశాలపై తీర్మానాలు ఆమోదించారు.హైదరాబాద్ ఆతిథ్యం, తెలంగాణ అభివృద్ధిని చూసి జాతీయ ప్రతినిధులు అబ్బురపడ్డారు.ఈ సమావేశం జర్నలిస్టుల ఐక్యతకు కొత్త శక్తిని ఇచ్చిందని సురేష్ శర్మ అన్నారు.ఈ రెండు రోజుల సదస్సు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని నేతృత్వంలో జరుగగా సంస్థ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రా పార్టీనిధులు హాజరయ్యారు.కాగా ఈ కార్యక్రమాలలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి హనూమాండ్ల ఝాన్సీ, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఆయూబ్, డెమాక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వివేక్, సామాజిక వేత్త శ్రీ కరాటే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశాల్లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆలిండియా రైతు సంఘం (ఏఐకేఎస్)రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉడుత రవీందర్ ఏకగ్రీవం

**- పార్టీ నిర్మాణం కోసం తనకున్న పది గుంటల భూమిని అమ్మి పెట్టిన నేత**




జనగామ:ఎప్రిల్ 25(తెలంగాణ వాణి ప్రతినిధి) అఖిల భారత కిసాన్ సభ తెలంగాణ రాష్ట్ర శాఖ సహాయ కార్యదర్శిగా ఉడుత రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈనెల 23,24,25 తేదీలలో ఆ సంఘం 3 వ రాష్ట్ర మహాసభ ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ చిల్పూర్ మండల కమిటీ కార్యదర్శి సాధం రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశాడు. తెలంగాణ రాష్ట్ర గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీస్)రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న ఉడుత రవీందర్ కు ఇప్పుడు అదనంగా రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాధ్యతల్లో కొనసాగనున్నట్లు ఆయన తెలియజేశాడు. జనగామ జిల్లా,చిల్పూర్ మండలం,కృష్ణాజిగూడెం గ్రామంలో,ఒక నిరుపేద యాదవ కుటుంబంలో జన్మించిన ఉడుత రవీందర్ చిన్ననాటి నుండి సీపీఎం పార్టీ అనుబంధం సంఘాలైన ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,గొర్రెల మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీస్)రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా,సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులుగా,నిర్మల్ జిల్లా ఇంచార్జిగా పూర్తి కాలం కార్యకర్తగా పని చేస్తున్నారు ఉడుత రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో మొదటగా వ్యవసాయశీ,రానున్న రోజులలో సంక్షోభంలో పడే ప్రమాదం ఉన్నది. కావున గొర్రెల మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీస్)గొల్లకురుమలు కూడ వ్యవసాయ అనుబంధంగా గొర్రెల వృత్తిని నమ్ముకోని చేసీన గొల్లకురుమలు అభివృద్ధి కావడం లేదు అందుకు గొర్రెల కాపరి వృత్తి తో పాటు వ్యవసాయంలో కూడా గొల్ల కురుమలు ముందుండాలని కోరుకుంటూ వారికి గొర్రెల వృత్తితోపాటు వ్యవసాయం మీద కూడా వారిని అభివృద్ధి

## రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



చౌటుప్పల్ (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి) మండలంలోని బంగారిగడ్డ, ఆరెగూడెం గ్రామాల్లో నలుగురు నిరుపేదలకు రూ.10వేలు చొప్పున అందజేత రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ మాధవరెడ్డి సహకారంతో శుక్రవారం చౌటుప్పల్ మండలంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. జహంగీర్ ఖాన్ బంగారిగడ్డ, చౌటుప్పల్ రూ. 10వేలు,హసీనా బేగం బంగారిగడ్డ రూ. 10వేలు,పెండెం ఉమారాణి అర్రెడ్డిగూడెం రూ. 10వేలు, ముద్దం నాగేష్ గౌడ్ అర్రెడ్డిగూడెం రూ. 10వేలు, బంగారిగడ్డలో జరిగిన కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఎం.ఏ. ఖయ్యూం, నల్ల నర్సింహా, ఏసుదాస్, షాదీఖానా మాజీ చైర్మన్ హైజిజ్ పాషా, షాదీఖానా చైర్మన్ కరీం, వెంకటేష్ లబ్ధిదారులకు నగదు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆరెగూడెం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మగాని సాయిరాం గౌడ్, మాజీ సర్పంచ్ ముద్దం సుమిత్ర, సత్తయ్య గౌడ్, యెట్ట శంకరయ్య, సురివి వెంకటేశం, ముద్దం రాజేష్, నల్ల లక్ష్మయ్య, పెండెం బాలరాజు, అంతటి వెంకటేశం, బొల్లు దత్తు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత**




జగిత్యాల: ఏప్రిల్ 25 (తెలంగాణ వాణి ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా బీర్ పూర్ మండలంలోని నేదునూర్ గ్రామంలో శనివారం రోజున భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు నిర్వహించారు. భూమి రీ- సర్వే చేయుటలో చట్టం పరిదిలో వున్నా 1923 గురించి, సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి గ్రామ సభలో నేదునూర్ గ్రామ రైతులకు, గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, సర్వే, భూమి కొలతల అదికారి, బీర్ పూర్ తహశీల్దార్, మండల సర్వేయర్, మండల గిర్దావర్, ఆర్ ఐ లు, స్థానిక పంచాయితీ కార్యదర్శులు, సంబంధిత జిపిఓలు, స్థానిక సర్పంచ్ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పాలన అదికారి, నూతనముగా అనుమతి పొందిన సర్వేయర్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతుకు తీరని కష్టాలు



చిగురుమామిడి ఎప్రిల్ 25 ( తెలంగాణ వాణి విలేఖరి ) కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం, సీతారాంపూర్ గ్రామానికి చెందిన మేకల బొందయ్య అనే కౌలు రైతు, అదే గ్రామానికి చెందిన ఓ రైతు భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం కొనసాగిస్తున్నాడు, ఆరుతడి పంట మొక్కజొన్న సాగు చేశానని, మూడెకరాలలో, 68 క్వింటాళ్ల 50 కిలోల దిగుబడికి 164 బస్తాలు, జోకినానరని, 137. మొక్కల బస్తాలకు ఇద్దరి రైతుల మీద ఆధార పడవలసి వచ్చిందని, మరో 23 బస్తాలకు మరో రైతు మీద ఆధారపడితే, వారి ఖాతాలోనే డబ్బులు జమ అవుతాయని రైతు తెలిపాడు. రైతుకు,ఎంత దిగుబడి వస్తుందో అంత దిగుబడిని ప్రభుత్వం కొనే విధంగా చూడాలని, ఒక రైతు, మరొక రైతు మీద ఆధారపడకుండా చూడాలని,, రైతుకు సంబంధించిన మక్కలు, ధాన్యం, ఎన్ని క్వింటాలైనా కొనుగోలు కేంద్రాలల్లో,తూకం వేసి సదరు రైతు ఖాతాలోనే డబ్బులు జమ చేయాలని ,లేని యెడల దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని, రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. రైతులు ఎన్ని క్వింటాళ్లు పండించిన, అన్ని క్వింటాళ్ల ధ్యాన్యం రైతు పేరు మీదనే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అంతర్గాం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి ) పెద్దపల్లి జిల్లా అంతర్గాం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, కార్యాలయ పనితీరును సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుతున్న సేవలు సమయానికి, పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మొగల్ పహాడ్ గ్రామ భూ సేకరణ ఎన్.టీ.పి.సి.అంశానికి సంబంధించి కొంతమంది రైతులు సమర్పించిన అభ్యంతరాలపై విచారణ చేసిన వివరములను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తూము రవీందర్ పాల్గొన్నారు.

# నిరూపయోగంగా ఉన్న చేతి పంపులన్ని రిపేరు .

## ప్రతి ప్రజా సమస్యను పరిష్కరిస్తా

## సర్పంచు దేవులపల్లి విజయ్ కుమార్



ఏటూరునాగారం (తెలంగాణ వాణి) ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి గ్రామంలో గత5 సంవత్సరాలుగా చేతి పంపులు నిరూపయోగంగా పక్కకి పడి ఉన్న అన్ని గ్రామ ప్రజల ద్వారా విషయం తెలుసుకున్న సర్పంచు దేవులపల్లి విజయ్ కుమార్ వెంటనే స్పందించి పక్కకి పడి ఉన్న చేతిపంపులన్నీ తాను దగ్గరుండి రిపేరు చేసి పునాప్రారంభించారు. ఈ సందర్బంగా వాడ ప్రజలు మాట్లాడుతూ వేసవి కాలంలోనే కాదు చాలా సందర్భాల్లో నీటి సమస్యని ఎదుర్కుంటున్నాము ముఖ్యంగా వర్షాకాలం వస్తే చాలు కరెంట్ కొరత వచ్చినప్పుడల్లా తాము నీటి సమస్యని ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పాము అనంతరం. ప్రజల దాహార్థిని గుర్తించిన సర్పంచు దేవులపల్లి విజయ్ కుమార్ తాను ప్రజల మనిషినని ప్రజల సమస్య ఎక్కడ ఉంటే అక్కడ తాను ముందంజలో ఉంటానని చెప్పారు .అంతే కాకుండా గ్రామంలో ఉన్న పలు రకాల సమస్యలని తాను దగ్గరుండి బాగుచేయించడం జరిగింది ఈ సందర్బంగా కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియచేస్తున్నరు.

# బీజేపీ పండిత్ దీందయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ విజయవంతం



మక్తల్ (తెలంగాణ వాణి) భారతీయ జనతా పార్టీ మక్తల్, మాగనూర్, క్రిష్ణ మండలాల పండత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ శనివారం ఉదయం 9 గంటలకు వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు మక్తల్ అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతీతులుగా రాష్ట్ర నాయకులు బి కొండయ్య జిల్లా అధ్యక్షులు కొండా సత్య యాదవ్, పాల్గొనగా 5 కాలంశాలు సైదంతిక భూమిక, బీజేపీ చరిత్ర వికాసం, అంతొదయం కేంద్ర ప్రభుత్వ పథకాలు,బూత్ స్థాయిలో చేయాల్సిన కార్యక్రమాలు, మన కార్య పద్ధతులు పట్ల, రాష్ట్ర నాయకులు బి కొండయ్య,అమర్ దీక్షిత్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, జిల్లా అధ్యక్షులు కొండా సత్యాయాదవ్, మరియు జిల్లా మాజీ అధ్యక్షులు పగడుకుల శ్రీనివాస్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎం భాస్కర్ నాయకులకు కార్యకర్తలకు దిశ నీదేశం చేశారు. కాలంశం వారీగా బలరాం రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మండలాల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జయానంద్ రెడ్డి, నల్లె నర్సప్ప అధ్యక్షత వహించగా కార్యక్రమం న్ని జిల్లా ఉపాధ్యక్షులు కర్నె స్వామి సమన్వయము చేశారు. కార్యక్రమం లో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దేవరింటి నర్సింహ రెడ్డి,జిల్లా కార్యదర్శి కనకరాజు, వాకిటి మల్లేష్,కౌన్సిలర్ లు సత్యమ్మ, టప్ప క్రిష్ణ,మాజీ అధ్యక్షులు జి శ్రీనివాస్ లు, జి నారాయణ,బ్యాత్రి రాజు, వన్నవాడా శ్రీకాంత్,మండలాల ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, సచిన్ బాట్, కరిమని తిమ్మప్ప, , జనార్ధన్, ఖానాపురం సురేష్ జిల్లా మండల పదాది కారులు బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్‌ల నిర్మాణానికి,రెడ్కో నోటిఫికేషన్

## తెలంగాణలో విద్యుత్ వాహనదారులకు తొలగనున్న కష్టాలు

## జనగామ జిల్లాకు 20-30 స్టేషన్లు వచ్చే అవకాశం

జనగామ (తెలంగాణ వాణి ప్రతినిధి) రాష్ట్ర వ్యాపితంగా విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల నిర్మాణం కోసం టెండర్లు పిలవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఆ నిర్ణయాన్ని అమలు చేయడంలో భాగంగా,తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల నిర్మాణం కోసం ఇంధన వనరుల పునరుద్ధరణీయఅభివృద్ధి సంస్థ (రెడ్కో)మౌలిక సదుపాయాల వ్యయంలో 80% రాయితీ ఇస్తామని ప్రకటించింది.ఆశావహులైన లబ్ధిదారులకు హైదరాబాద్ లాంటి ప్రధాన పట్టణాల్లో రోడ్డుకు సమీపంలో 200 చ.గజాల స్థలం ఉంటే,ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవచ్చని ఒక ప్రకటనలో రెడ్కో తెలియచేసింది.రోజూ స్థిర ఆదాయం వచ్చే ఈ స్టేషన్ల ఏర్పాటుకు టెండర్లను ఆహ్వానిస్తూ ఈ రోజు ఉదయం నోటిఫికేషన్ జారీచేసింది.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ఈ-డ్రైవ్ కార్యక్రమం కింద రాష్ట్రంలో కొత్తగా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను,ఏర్పాటు చేయనున్నట్లు ఆ ప్రకటనలో తెలియజేసింది.రాష్ట్రంలో విద్యుత్ వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతున్నందున ఛార్జింగ్ స్టేషన్ల నిర్మాణం కోసం మౌలిక వసతులను అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.స్టేషన్లను ఏర్పాటు చేసుకునేవారికి స్థిరంగా ఆదాయం వస్తుందని రెడ్కో అధికారులు తెలిపారు.అంతేకాకుండా,ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయల వ్యయంలో 80% రాయితీ కూడా ఇస్తామని దీంతో పెట్టుబడి భారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలియ చేసింది.రాష్ట్ర వ్యాపితంగా దాదాపు వెయ్యి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి సంకల్పించినట్లు పేర్కొన్నది.హైదరాబాద్,వరంగల్,పటాన్‌చెరు,సంగారెడ్డి,కరీంనగర్,నల్గొండ వంటి ప్రధాన పట్టణాలు,నగరాల్లో భూములున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.హైదరాబాద్ నగరం వెలుపల ప్రస్తుతం విద్యుత్ వాహనాల సంఖ్య తక్కువగా ఉన్నందున పట్టణాల్లో ఛార్జింగ్ కోసం భారీగా డిమాండ్ వస్తోంది.దరఖాస్తుదారులకు కనీసం 200 చ.గజాల స్థలం ఉండాలి.అది జాతీయ లేదా రాష్ట్ర ప్రధాన రహదారుల వెంట,అధిక రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఉండాలి. మార్కెట్లు,మాల్స్,వాణిజ్య కేంద్రాల సమీపంలో,24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండటం తప్పనిసరి అని ప్రకటించింది.అదనంగా పార్కింగ్ సౌకర్యం,సమీపంలో విద్యుత్ కనెక్షన్ ఉండాలి.భూమి యాజమాన్య పత్రాలు,దరఖాస్తుదారు గుర్తింపు పత్రాలు,భూమి ఎక్కడ ఉందనే ఫొటోలు,లేఅవుట్ వివరాలు,విద్యుత్ కనెక్షన్ సమాచారం వంటి పత్రాలతో వచ్చేనెల 3 లోగా దరఖాస్తులు సమర్పించాలని ఆ సర్క్యులర్లో పేర్కొన్నది.ప్రతిపాదిత ప్రదేశాలను అధికారులు పరిశీలించిన తర్వాతే తుది ఎంపిక జరుగుతుంది.ఆసక్తిగలవారు తగు వివరాల కోసం టీజీ రెడ్కో అధికారిక వెబ్‌సైట్(టీజీరెడ్కో.తెలంగాణ.జీఓవి.ఐ ఎన్)లో గాని, 6304903957, 6304903935 నంబర్లను గానీ సంప్రదించి అన్ని వివరాలను తెలుసుకోవచ్చునని రెడ్కో ఆ ప్రకటనలో తెలియజేసింది.

# హౌస్ సెన్సస్ ట్రైనింగ్ ముగింపు



మహాదేవపూర్ (తెలంగాణ వాణి) మహాదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో 2027జనాభా గణన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండలంలోని 30 మంది ఎన్యూమరేటర్లకు, సూపెర్వైసర్లకు ట్రైనింగ్ నిర్వహించారు.మే నెల 11వ తేది నుండి జూన్ 9వ తేది వరకు చేపట్టాల్సిన ఇండ్ల గణనకు సంబందించిన విధుల నిర్వహణ, గణన విధానం ఆన్లైన్ యాప్ లో సేకరించాల్సిన అంశాలపై మూడు రోజులపాటు ఫీల్డ్ ట్రైనర్స్ బి.ప్రభాకర్ రెడ్డి మరియు బి.రఘునాథరెడ్డి కు శిక్షణనిచ్చారు. చివరి రోజు ముగింపు కార్యక్రమంలో మహాదేవపూర్ తహసీల్దార్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడు నిబద్ధతతో సమాచారం సేకరించి కచ్చితత్వంతో నమోదు చేయాలని అన్నారు. ఎన్యూమరేటర్లతో ,సూపెర్వైసర్లతో సేవాభావ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో నేటి నుంచి ఆన్ లైన్ జనాభా లెక్కలు



హైదరాబాద్:ఏప్రిల్ 25 (తెలంగాణ వాణి ప్రతినిది) తెలంగాణలో తొలిసారిగా జనాభా లెక్కలు నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా జనాభా లెక్కల షెడ్యూల్ ను తెలంగాణ రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి ప్రకటించారు. జన గణన రెండు దశల్లో జరగ నుంది.మొదటి దశలో ఏప్రిల్ 26 నుంచి మే 9 వరకు ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరిస్తా రు.తుది దశలో ఫిబ్రవరి 9,2027 నుంచి ఫిబ్రవరి 28,2027 వరకు జనగణన నిర్వహిస్తారు.జనాభా లెక్కల సేకరణ పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది.

# సెలూన్ కార్మికుడిపై దురుసు ప్రవర్తన కరీంనగర్ త్రీ టౌన్ ఎస్ఐ సస్పెన్షన్

కరీంనగర్:ఏప్రిల్ 25 (తెలంగాణ వాణి) కరీంనగర్ నగరంలోని దుర్గమ్మగడ్డ, ఖాన్‌పురా ప్రాంతంలో ఉన్న ఒక హెయిర్ కట్టింగ్ సెలూన్ లో పోలీసు అధికారి ప్రవర్తన కు సంబంధించిన ఘటనపై విచారణ చేపట్టిన ఉన్నతా ధికారులు సదరు అధికారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.శనివారం ఉదయం సుమారు 07:30 గంటల సమయంలో కరీంనగర్ ××× టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎన్. చైతన్య చందర్,న్యూ ప్రజా హెయిర్ స్టైల్’ సెలూన్‌కు వెళ్లారు.ఆ సమయంలో షాప్ శుభ్రపరిచే పనుల్లో నిమగ్నమై ఉన్న కార్మికుడు పగడాల రాము(50)ఎస్ఐను చూసి మర్యాదపూర్వకంగా “అన్నా కూర్చో” అని పలికారు. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్ఐ,బాధితుడిని అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా అతనిపై చేయి చేసుకున్నాడు. ఈ దృశ్యాలన్నీ సెలూన్‌లోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయి, సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.?ఘటన జరిగిన సమయంలో ఎస్ఐ చైతన్య చందర్ ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద బందోబస్త్ విధులు ముగించుకుని ఇంటికి వెళ్తు న్నట్లు విచారణలో తేలింది. ?సామాన్య పౌరుడిపై దాడి చేయడం,అధికార దుర్వి ని యోగానికి పాల్పడటం మరియు విధి నిర్వహణలో అనుచితంగా ప్రవర్తించినట్లు విచారణ నివేదికలో స్పష్ట మవ్వడంతో కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మరియు రాజన్న జోన్-××× డి.ఐ.జి.సిఫారసు మేరకు ఉన్నతాధికారులు సదరు ఎస్ఐను సస్పెండ్ చేశారు. పోలీస్ శాఖ క్రమశిక్షణకు మారుపేరు. సామాన్య ప్రజల తో అసభ్యంగా ప్రవర్తించినా, చట్టాన్ని అతిక్రమించి అధికా రాన్ని దుర్వినియోగం చేసినా ఎంతటి వారినైనా సహించేది లేదు.క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని కరీంనగర్ సీపీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రారంభానికి ఐడిఓసిని సిద్దం చేయండి : కలెక్టర్ చిత్రా మిశ్రా

## బ్యాలెన్స్ వర్క్ సత్వరమే పూర్తి కావాలి

## పనుల పురోగతిపై సమీక్ష.



కరీంనగర్:ఏప్రిల్ 25 (తెలంగాణ వాణి ప్రతినిది) నూతనంగా చేపట్టిన ఇంటిగ్రే టెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ బ్యాలెన్స్ పనులను సత్వర మే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారుల ఆదేశించారు.తద్వారా జూన్ రెండులోగా ప్రారంభానికి కాంప్లెక్స్ ను అన్ని రకాలుగా సిద్ధం చేసి ఉంచాలని సూచిం చారు.ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ పనుల పురోగతిపై శనివారం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇంకా మిగిలి ఉన్న పనులపై వివరా లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ యుద్ధ ప్రాతిపదికన మిగిలిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.జూన్ రెండు లోగా అన్ని పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు.పనులను వేగవం తంగా పూర్తి చేయాలని తెలి పారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి ఆర్డీవో కే.మహేశ్వర్ ఆర్ అండ్ బి ఎస్ఈ కే రామ్, ఈఈ నరసింహచారి పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సీనియర్ పాత్రికేయుడు గన్ను శ్రీనివాస్ అకస్మిక మృతి







హుజురాబాద్ : ఏప్రిల్ 25 (తెలంగాణ వాణి) హుజురాబాద్ మండలంలోని చెల్పూరు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు గన్ను శ్రీనివాస్ (54) గుండెపోటుతో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. గన్ను శ్రీని వాస్ గతంలో చురకలు పత్రిక విలేకరిగా తన వృత్తిని ప్రారంభించి చాలా ఏళ్లు సాక్షి దినపత్రికలో పనిచేసి,కొంత కాలంగా తనే సొంత యూ ట్యూబ్ ఛానల్ పెట్టుకుని పాత్రికేయ వృత్తిని కొనసాగి స్తున్నారు.గత నాలుగేళ్ల క్రితం వృత్తిలో భాగంగా జమ్మికుంటకు ద్విచక్ర వాహనముపై వెళ్తూ ఒక్కసారిగా పంది వాహనానికి ఢీకొట్టడంతో కిందపడి తలకు తీవ్ర గాయమై కోమాలోకి వెళ్లి చావును ఎదిరించారు. తిరిగి శుక్రవారం గుండెపోటుకు గురైన శ్రీని వాస్ ను జమ్మికుంట ఆసు పత్రికి తరలించే క్రమంలో తుది శ్వాస విడిచారు.గన్ను శ్రీనివాస్ కు భార్య,ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు.

### నివాళులర్పించిన జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు

హుజురాబాద్,జమ్మికుంట లకు చెందిన పాత్రికేయులు ప్రజా ప్రతినిధులు గన్ను శ్రీనివాస్ మృతదేహానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.సీనియర్ పాత్రికేయు డు గన్ను శ్రీనివాస్ అకస్మిక మృతితో హుజురాబాద్, జమ్మికుంట ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు కాయిత రాములు,నాయిని శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ రోంటాల సుహాసిని మనోజ్ రావు,చేల్పూర్ గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి రఘు,ఎసిపి మాధవి,మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఇరుమళ్ళ రాణి సురేందర్ రెడ్డి,ఎలక్ట్రా నిక్,ప్రింట్ మీడియా జర్నలి స్టులు,పలువురు కౌన్సిల ర్లు,పలువురు నేతలు, పలువురు అధికారులు ఎంతోమంది ఆయన ఇంటికి చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల (తెలంగాణ వాణి)కర్షకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుం దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.కోరుట్ల నియోజక వర్గ పరిధిలోని మల్లాపూర్ మండలం వివిధ గ్రామాల్లో ఐకెపి ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల మల్లాపూర్ మండల వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్ పర్సన్ అనతడుపుల పుష్పలత నర్సయ్య,మండల రెవెన్యూ అధికారి రామచందర్ లతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లా డుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టింగు ల పేరుతో రైతులను మోసం చేసిందని కానీ నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాతిగా నిలుస్తూ ఎలాంటి కట్టింగులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు జరిగేలా చూస్తున్నామన్నారు.రైతుల కు ఎలాంటి ఇబ్బంది కలగకుం డా ప్రభుత్వం ఆదుకుంటూ తూకం విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా ఊరుకోబోమని అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మొగిలిపేట, ఓబులా పూర్,సంగెం శ్రీరాంపూర్, పాత,కొత్త దామ్రాజ్ పల్లి, నడికుడా,రాఘవపేట, ముత్యంపేట,సాతారం, గుండంపల్లి,చిట్టాపూర్, సిరిపూర్,ముస్తాపూర్, రత్నాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో మల్లాపూర్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వనతడుపుల పుష్ప లత నర్సయ్య,మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు,మాజీ సర్పంచ్ లు,మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్య క్షులు జలపతి రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్య దర్శి రాజోజి సదానంద చారి, కోరుట్ల నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకు డు,కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకులు,సభ్యు లు,ఐకెపి ప్యాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగారం రోడ్డు చౌరస్తా లో డ్రైనేజి కాలువ నిర్మాణానికి శ్రీకారం



హుస్నాబాద్,ఏప్రిల్ 25 తెలంగాణ వాణి ప్రతినిది పట్టణంలోని 13వ వార్డులో మురికి కాలువ నిర్మాణ పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా మంజూరైన ఈ పనులు వార్డులోని సంపతి రాజిరెడ్డి ఇంటి నుండి నాగారం రోడ్డు చౌరస్తా వరకు డ్రైనేజీ నిర్మాణాన్ని చేపడుతున్నారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఆమెతో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్,మున్సిపల్ వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ, 13వ వార్డు కౌన్సిలర్ బొల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ... పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కాలువ నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రాంతంలో నీటి నిల్వ సమస్యలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

RNI No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
ఆదివారం, ఏప్రిల్ 26, 2026

# అనవసర వివాదాలు...

**హైదరాబాద్,** మనదేశంలో ఎన్నో రాష్ట్రాలు ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా ఉన్నాయి. వీటన్నింటికీ లేని గొప్ప నేపథ్యం తెలంగాణ రాష్ట్రానికి ఉంది. ఎందుకంటే మిగతా రాష్ట్రాలు ఎటువంటి ఉద్యమ నేపథ్యం లేకుండా ఏర్పడ్డాయి. తెలంగాణ రాష్ట్రం మాత్రం ఉద్యమాలు చేస్తే.. ప్రాణాలను తృణప్రాయంగా వదిలేస్తే వచ్చింది. ఆందోళనలు, నిరవధిక నిరాహార దీక్షలు, మిలియన్ మార్చ్ లు, వంటా వార్పు లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో చేస్తేనే తెలంగాణ సాకారమైంది.స్వీయ అస్తిత్వ కాంక్ష అనేది తెలంగాణ మట్టిలోనే ఉంది. అందుకే ఇక్కడ రాజకీయ చైతన్యం.. సామాజిక చైతన్యం.. ప్రజలలో ధిక్కారస్వభావం అధికంగా ఉంటాయి.. కాళోజి నారాయణరావు.. జయశంకర్.. పోటు కృష్ణమూర్తి.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది ఉద్యమకారుల వారసత్వం తెలంగాణ లో ప్రతి ప్రాంతంలో కనిపిస్తూనే ఉంటుంది. తెలంగాణ ఉద్యమం ఏర్పడేందుకు ప్రధాన కారణం ఆంధ్ర పాలకుల దోపిడి.. వివక్ష.. వీటినుంచి తెలంగాణ తనను తాను కాపాడుకొనేందుకు అనేక రకాలుగా ఉద్యమాలు చేయాల్సి వచ్చింది. ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వచ్చింది. చివరికి తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇటువంటి వాతావరణం మళ్లీ కనిపిస్తుంటే ఇంతకంటే దారుణం మరొకటి ఏమి ఉంటుంది.నాడు తెలంగాణ ఉద్యమం తీవ్రంగా సాగుతున్నప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాకను తీవ్రంగా నిరసిస్తూ మహబూబాబాద్ లో తెలంగాణ ఉద్యమకారులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. కానీ అటువంటి జగన్మోహన్ రెడ్డిని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్ కు తోడుకొని వచ్చారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి కెసిఆర్ హాజరయ్యారు. అప్పట్లో చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ పేరుతో జగన్మోహన్ రెడ్డికి కెసిఆర్ సహాయం చేసినట్టు వార్తలు వచ్చాయి. అంతేకాదు రాయలసీమ ను బంగారు తునక చేస్తానని.. తెలంగాణ నుంచి ఎంత నీటినైనా సరే ఇస్తానని కేసీఆర్ ప్రకటించారు.. అంతేకాదు పోతిరెడ్డిపాడు వెడల్పుకు సహకరించారు. ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ జమానాలో ఆంధ్ర ప్రాంతానికి అనుకూలంగా చాలా జరిగాయి.. నాడు జాతీయ పార్టీ ఊహల్లో తేలియాడుతూ.. దేశానికి ప్రధానమంత్రి కావాలని ఆరాటంలో కేసీఆర్ చాలా చేశారు. చివరికి తనే కామారెడ్డిలో ఓడిపోయారు.ఇప్పుడు ఇదే కేసీఆర్ సరికొత్త పల్లవి అందుకున్నారు.. నాడు తెలంగాణ ఉద్యమంలో తాను కరీంనగర్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తే.. తన మీద కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జీవన్ రెడ్డిని ఇప్పుడు భారత రాష్ట్ర సమితిలో చేర్చుకున్నారు. ఆయనకు ఏకంగా పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారు. అంతేకాదు ఆయనను గొప్ప నాయకుడిగా పేర్కొన్నారు. నాడు ఇదే ఎన్నికల్లో తనకు వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే ముఖ్యమని.. తెలంగాణ ఉద్యమంతో ఏం సంబంధం అని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పుడు తరచూ చంద్రబాబును.. రేవంత్ రెడ్డిని ఇష్టానుసారంగా తిట్టే కేసీఆర్.. నాడు తన మీద వ్యతిరేకంగా పోటీ చేసిన జీవన్ రెడ్డిని పార్టీలోకి ఎలా ఆహ్వానిస్తారనేది ఇక్కడ గమనించదగ్గ విషయం.రేవంత్ రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల మీదికి రైఫిల్ తీసుకుని వెళ్ళాడు.. ఉద్యమకారులను తిట్టాడు.. ఆంధ్ర పార్టీలో పని చేశాడు.. అంటూ విమర్శిస్తున్న గులాబీ పార్టీ నేతలు.. జీవన్ రెడ్డి రాకను ఏ విధంగా సమర్థించుకుంటారో చెప్పాల్సి ఉంది.ఇక రేవంత్ రెడ్డి విషయానికి వస్తే.. నాడు ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు అతిగతి లేదు. తెలంగాణ రాష్ట్రానికి ఉద్యమ గేయాన్ని రాష్ట్ర గేయంగా మార్చినప్పటికీ.. ఇంకా చేయాల్సిన పనులు చాలానే ఉన్నాయి. నాడు జీవన్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా పోటీలో ఉన్నప్పుడు ప్రచారం చేసింది రేవంత్ రెడ్డి. ఆయనను గొప్ప నాయకుడిగా పేర్కొంది కూడా రేవంత్ రెడ్డినే. ఇప్పుడు అదే రేవంత్ రెడ్డి జీవన్ రెడ్డిని విమర్శించారు. జీవన్ టోన్ అంటూ మండిపడ్డారు. అంతేకాదు జగిత్యాల నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి గెలిచిన డాక్టర్ సంజయ్ కుమార్ ను గొప్ప నాయకుడిగా అభివర్ణిస్తున్నారు.

వాస్తవానికి కెసిఆర్, రేవంత్ మాట్లాడుతున్న మాటలు తెలంగాణ ప్రజల్లో చర్చకు దారితీస్తున్నాయి. సోషల్ మీడియా ఇప్పుడు బలంగా ఉంది కాబట్టి గతంలో ఈ నాయకులు మాట్లాడిన మాటలను.. ఇప్పుడు మాట్లాడిన మాటలను ఒకసారి బేరీజు వేసుకుంటే అవసరాలకు తగ్గట్టుగానే ఉన్నాయి. వారి పార్టీలో ఉన్నప్పుడు ఒక విధంగా.. పార్టీ నుంచి వెళ్లిపోయిన తర్వాత మరొక విధంగా మాట్లాడటం పట్ల ప్రజలు ఈసడించుకుంటున్నారు. చివరిగా జగిత్యాల సభలో కేసీఆర్ చెప్పినట్టు దళిత బంధు లక్ష కుటుంబాలకు రాలేదు. చివరికి స్టేషన్ ఘన్ పూర్ నాటి ఎమ్మెల్యే రాజయ్య దళిత బంధు పథకాన్ని తనకు అనుకూలంగా మార్చుకుంటే.. పత్రికలలో కథనాలు రావడంతో ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించాల్సి వచ్చింది. దీనిని బట్టి నాడు కేసీఆర్ అమలు చేసిన పథకాలు ఎంత గొప్పగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.రేవంత్ రెడ్డి భూపాలపల్లి జిల్లా సభలో చెప్పినట్టు అందరి రైతుల వ్యవసాయ రుణాలు మాఫీ కాలేదు. కొందరి రైతులకు రైతు భరోసా డబ్బులు కూడా బ్యాంకులు ఇవ్వకుండా రుణాలలో మినహాయించుకున్నాయి.. ఏతావాతా చెప్పేది ఏంటంటే.. కెసిఆర్ కోరుకున్నట్టుగా బంగారు తెలంగాణ కాలేదు. రేవంత్ రెడ్డి చెబుతున్నట్టుగా రైజింగ్ తెలంగాణ ఏర్పడలేదు.

## ఏడాది తర్వాత రన్యా రావుకు బెయిల్

**బెంగళూరు,** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కన్నడ నటి రన్యా రావు బంగారం స్మగ్లింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న నటికి.. ఎట్టకేలకు బెయిల్ మంజూరయ్యింది. ఏడాది నుంచి ఆమె బెయిల్ కోసం చేస్తోన్న ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. ప్రస్తుతం రన్యా రావు పరప్పన అగ్రహారం సెంట్రల్ జైల్లో ఖైదీగా ఉన్నారు.బంగారం అక్రమ రవాణా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ.. ఏడాది నుంచి జైల్లో ఉన్న కన్నడ నటి రన్యా రావుకు ఊరట లభించింది. కర్ణాటక కోర్టు ఆమెకు బుధవారం నాడు బెయిల్‌ను మంజూరు చేసింది. మొత్తం రూ.102 కోట్ల విలువైన బంగారాన్ని దుబాయ్ నుంచి దేశానికి అక్రమంగా తరలించారనేది ప్రధాన ఆరోపణ. ఆర్థిక నేరాల విచారణ న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడంతో రన్యా రావు జైలు నుంచి త్వరలోనే విడుదల కానున్నారు. దుబాయ్ నుంచి బెంగళూరుకు 14.8 కిలోల బంగారాన్ని అక్రమంగా తరలిస్తుండగా గతేడాది మార్చి 3న కెంపెగౌడ విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులకు రన్యా రావు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ భారీ స్మగ్లింగ్ కేసు దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. కర్ణాటక సీనియర్ పోలీస్ అధికారి కే. రామచంద్రరావుకు రన్యా రావు సవతి కూతురు. ఈ కేసులో ఆయన పాత్రపై కూడా అప్పట్లో అనుమానాలు వ్యక్తమయ్యాయి.ఈ కేసులో ఏడాది నుంచి బెంగళూరులోని పరప్పన అగ్రహారం సెంట్రల్ జైల్లోనే నటి రన్యా రావు ఉన్నారు. ఆమె బెయిల్ కోసం అనేకసార్లు చేసిన ప్రతిపాదనలను కోర్టులు తిరస్కరించాయి. కేసు తీవ్రత దృష్ట్యా హైకోర్టు ఆమె బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. అంతేకాదు, రన్యా రావుపై 'విదేశీ మారక ద్రవ్య రక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ' చట్టం కింద కేసు నమోదయ్యింది. ఈ చట్టం కింద అరెస్టైన వారు తప్పనిసరిగా ఏడాది జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. అందుకే గత ఏడాది కాలంగా బెయిల్ కోసం ఆమె చేసిన ప్రయత్నాలు విఫలయమ్యాయి.రూ. 102 కోట్ల విలువైన బంగారం స్మగ్లింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రన్యా రావు పాత్రపై పక్కా ఆధారాలతో ప్రత్యేక కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. సీనియర్ ఐపీఎస్ అధికారికి ఆమె సవతి కుమార్తె కావడంతో తనను ఎవరూ తనిఖీ చేయరనే ధైర్యంతో బంగారం స్మగ్లింగ్‌కు తెరతీసింది. కేవలం 15 రోజుల వ్యవధిలో రన్యా రావు నాలుగు సార్లు దుబాయ్ పర్యటనకు వెళ్లడం అనుమానం రేకెత్తించింది. దీంతో 2025 మార్చి 3న దుబాయ్ నుంచ తిరిగొస్తుండగా విమానాశ్రయం ఎగ్జిట్ గేట్ వద్ద రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు అడ్డుకుని తనిఖీ చేయడంతో గుట్టురట్టయ్యింది. ఏకంగా ఆమె వద్ద 14.2 కిలోల బంగారం బయటపడింది. కమిషన్ కోసం కక్కుర్తిపడి గోల్డ్ స్మగ్లింగ్‌లో భాగస్వామ్యమైనట్టు తేలింది. కిలోకు రూ.4-5 లక్షలు కమిషన్‌గా వచ్చేదని ఈడీ విచారణలో వెల్లడయ్యింది. ఇక, ఈ కేసులో రన్యారావుతో పాటు తెలుగు వ్యక్తి తరుణ్ కొండూరు, బళ్లారికి చెందిన వ్యాపారి సాహిల్ సకారియా జైన్‌లు కూడా ఉన్నారు.

## మండలిలో పట్టు కోసం ప్రణాళికలు

**గుంటూరు,** వైయస్సార్ కాంగ్రెస్పార్టీకి చాలామంది నేతలు గుడ్ బై చెప్పారు. కొంతమంది అయితే వైసిపి ద్వారా వచ్చిన పదవులను సైతం వదులుకునేందుకు సిద్ధపడ్డారు. ఆ పదవులకు రాజీనామా చేశారు. కూటమి పార్టీలో చేరిపోయారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేసిన రాజీనామాను ఆమోదించారు కానీ.. పదవులకు రాజీనామా ఆమోదించడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలా మంది ఎమ్మెల్సీలు గుడ్ బై చెప్పారు. కూటమి పార్టీలో చేరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డిని వారు విమర్శిస్తున్నారు. ఐ

అలాంటి వారిపై కచ్చితంగా చర్యలకు డిమాండ్ చేస్తారు. అనర్హత వేటు వేయాలని కోరుతారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆ పరిస్థితి లేదు. వ్యక్తిగతంగా రాజీనామా చేసినా ఆమోదించక.. బలవంతంగా ఆ పదవుల్లో ఉండాల్సిందేనని తేల్చి చెబుతున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఆ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేశారు. శాసనమండలి చైర్మన్ ఫార్మేట్లో తమ రాజీనామాలను సమర్పించారు. కానీ మండలి చైర్మన్ ఆమోదించకపోవడం వెనుక పెద్ద రాజకీయ కోణం ఉంది. సాంకేతికంగా వారు వైసిపి ఎమ్మెల్సీలు గానే కొనసాగాలని కోరుకుంటున్నారు. దీని వెనుక భారీ మాయాజాలం ఉంది. రాజీనామా చేసిన మరుక్షణం తమ బలం తగ్గిపోతుంది శాసనమండలిలో. ఆపై కూటమి బలం పెరిగిపోతుంది. చివరికి న్యాయస్థానాలు ఆదేశించినా శాసనమండలి చైర్మన్ వారి రాజీనామాలను ఆమోదించలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇదే ఎమ్మెల్సీలతో రాజీనామా చేసిన రాజ్యసభ సభ్యుల రాజీనామాలు ఆమోదం పొందాయి. వారి స్థానంలో కొత్త వారి ఎన్నిక కూడా జరిగిపోయిందిమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉంది. ఆ బలంతో రాజకీయం చేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం గురించి తెలియంది కాదు. 11 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే వారు సభకు వెళ్లడం లేదు. ఉన్న ఎమ్మెల్సీలపై ఆధారపడి శాసనమండలిలో రాజకీయం చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అక్కడ బలం తగ్గిపోతుందని తెలిసి ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం పొందడం లేదు. చివరకు న్యాయస్థానాలు ఆదేశిస్తున్న వారు వినడం లేదు. అయితే దీనిపై కూటమి ఎలా ముందుకు వెళ్తుందో చూడాలి.

# ఆర్టీసీ ప్రభుత్వ లో విలీనం చారిత్రాత్మకం

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందానికి కృతజ్ఞతలు
### శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటాం
### ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ రెడ్డి



హుస్నాబాద్ (తెలంగాణ వాణి ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కార్మికుల దశాబ్దాల డిమాండ్ అయిన ప్రభుత్వ విలీనం దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ రెడ్డి పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం హర్షణీయమని ఆయన అన్నారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపడంతో పాటు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మికులకు 11 శాతం పీఆర్సీ ప్రకటించడం పట్ల కార్మికుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, ఆలస్యం చేయకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు మంత్రుల బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఆర్టీసీ సమ్మె సందర్భంగా నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మాహుతి తెలంగాణ కార్మిక లోకాన్ని కలచివేసిందని పేర్కొంటూ, ఆయన కుటుంబానికి జేఏసీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి రాష్ట్ర నాయకత్వం అండగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇక ఆర్టీసీలో కార్మిక సంఘాల ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, రాబోయే రోజుల్లో సంస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఎంపీ రెడ్డి స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# తగ్గేదేలేదంటున్న రేషన్ మాఫియా

- సిద్దిపేట జిల్లాలో రెచ్చిపోతున్న రేషన్ బియ్యం మాఫియా
- అధికారులు దాడులు చేసిన డోంట్ కేర్ అంటున్న మాఫియా నేతలు
- దాదాపు 500 కింటల రేషన్ బియ్యం స్వాధీనం
- కొంతమంది అధికారుల కనుసైగల్లోనే అక్రమ రేషన్ బియ్యం దందా
- దాడులు జరుగుతాయని మాఫియాకు ముందుగానే సమాచారం ఇస్తున్న కొంతమంది అవినీతి అధికారులు







హైదరాబాద్ (తెలంగాణ వాణి) తెలంగాణ రాష్ట్రంలో పేదల కోసం ప్రభుత్వామిస్తున్న రేషన్ బియ్యం ఇప్పుడు అక్రమార్కులకు ధర సంపదగా మారింది దీనిపై పలు దినపత్రికలో వస్తున్న వరుస కథనాలతో విజిలెన్స్, ఎంఫోర్స్మెంట్ టాస్క్ ఫోర్స్ (సివిల్ సప్లై) అధికారులు వరుస దాడులు చేయడంతో క్వింటాళ్లకొద్దీ బియ్యం దొరకడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.( టీం లు 5 ఉన్న కేవలం టీం 2 అధికారులే అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపుతూ నిత్యం దాడులు చేయడం చూస్తుంటే మిగతా టీం ల అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు. అందులో అంతర్యం ఏమిటో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 5 టీముల అధికారులు తెలంగాణ వ్యాప్తంగా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం నిర్వహించే గోదాములు రైస్ మిల్లులపై దాడులు చేస్తే ప్రభుత్వానికి కోట్లలో లాభం ఉంటుందని, పేదవాడి బియ్యానికి రక్షణ ఏర్పడుతుందని తెలిసి కూడా దాడులు చేయకపోవడం గమనార్హం. సిద్దిపేట జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం దందా మరింత పెరుగుతూ అధికార యంత్రాంగానికే సవాల్‌గా మారుతోంది. రాయపోలు మండలంలోని రామారం గ్రామం కేంద్రంగా ఈ అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతుండగా, దాన్ని అడ్డుకునేందుకు టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్ అధికారులు తరచూ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ పరిస్థితిలో మాత్రం పెద్ద మార్పు కనిపించడం లేదు. తాజాగా అందిన పక్కా సమాచారంతో అధికారులు భారీ స్థాయిలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో శ్రీ సాయి మహదేవ రైస్ ఇండస్ట్రీస్ పేరుతో రత్నాకర్ యజమాని నిర్వహిస్తున్న గోదాంలో దాదాపు 500 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. విజిలెన్స్ ఇన్ఫోసిమెంట్ టాస్క్‌ఫోర్స్ (టీం 2) డీఎస్పీ వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో అక్రమంగా నిల్వ చేసిన బియ్యం గోదాములను గుర్తించి సీజ్ చేశారు. అయితే గతంలో కూడా ఇదే నిర్వాహకుడు రత్నాకర్ నిర్వహిస్తున్న గోదాంలో ఇలానే భారీగా బియ్యం పట్టుబడినా, ఈ దందాకు ప్రధాన కారకుడు రత్నాకర్ వ్యవహారంలో ఎలాంటి మార్పు కనిపించకపోవడం గమనార్హం. రత్నాకర్‌పై గతంలో కూడా కేసులు నమోదైనప్పటికీ, అవి అతనిని నిలువరించలేకపోయినట్టు స్థానికులు పేర్కొంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా కేసులు పెరుగుతున్నా, రేషన్ బియ్యం మాఫియా నిర్వాహకులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తమ అక్రమ కార్యకలాపాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇంత దర్జాగా అక్రమ దందాలు జరగడం వెనక ప్రభుత్వ శాఖలలో లోపాలున్నాయా.? లేక కొంతమంది అధికారులు మాఫియాతో చేతులు కలిపి పట్టించుకోవడం లేదు, అనే అనుమానాలకు తావిస్తోంది. దాడుల సమయంలో అక్కడికి జిల్లా సివిల్ సప్లై అధికారిణి (డిసీ ఎస్ఓ) తనుజ రాకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




గోదాముల్లో గోనె సంచులు పెద్ద ఎత్తున కనిపించినప్పటికీ, డిస్టిక్ మేనేజర్(డి ఎం) గోపికృష్ణ సైతం రాకపోవడం డిసిఎస్ఓ స్పందించకపోవడం మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతోంది. అధికారుల కనుసైగల్లోనే ఈ వ్యవహారం జరుగుతోందా.? కొంతమంది అధికారుల నిర్లక్ష్యమా.? లేక మాఫియాకు సహకారం ఉందా.? అనే కోణంలో విచారణ జరగాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఇక స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఈ అక్రమ రవాణా సాగుతుండటం కూడా ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

పోలీసులకు సమాచారం లేకపోవడం సాధ్యమా.? లేక తెలిసినా చర్యలు తీసుకోవడంలో అంతర్యమేమిటో.? అక్రమ రేషన్ బియ్యం గోదాములపై దాడులు జరుగుతాయని ముందస్తు సమాచారం కొంతమంది పోలీసు అధికారులు, సివిల్ సప్లై అధికారులు నిర్వాహకులకు ముందుగానే ఇస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ముఖ్యంగా పునరావృతంగా ఈ నేరాల్లో పాల్గొంటున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అధికార వర్గాల నుంచే సూచనలు వినిపిస్తున్నాయి.

మొత్తానికి, సిద్దిపేట జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం దందా ఏ మాత్రం ఆగకపోవడం, కొంతమంది అధికారులు సహకరించడం దానికి కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ మాఫియాపై కఠినంగా వ్యవహరించకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వానికి నష్టం వాటిల్లడంతో పాటు, పేదల ఆహార హక్కులు కూడా దెబ్బతింటాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ దాడులలో సివిల్ సప్లై విజిలెన్స్ సిఐ పాండరి, ఎస్సై సాంబశివరావు, ఏసిఎస్ఓ సాయి రవి, డిప్యూటీ తాసిల్దార్ రాజిరెడ్డి, అధికారి నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ‘హ్యాపీరాజ్’ మూవీ రివ్యూ!




జీవీ ప్రకాశ్ కుమార్ తన బాడీ లాంగ్వేజ్ కి తగిన కథలను .. పాత్రలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. ఆయన సినిమాలకి ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ పై కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన తాజా చిత్రంగా రూపొందినదే ‘హ్యాపీరాజ్’. మరియా రాజా దర్శకత్వం వహించిన ఈ సినిమా, మార్చి 27వ తేదీన థియేటర్లకు వచ్చింది. తెలుగు ఆడియన్స్ ను కూడా పలకరించిన ఈ సినిమా, ఈ రోజు నుంచి ‘ అమెజాన్ ప్రైమ్’లో స్ట్రీమింగ్ అవుతోంది. హ్యాపీరాజ్ (జీవీ ప్రకాశ్ కుమార్) ఓ మారుమూల గ్రామానికి చెందిన యువకుడు. అతని తండ్రి (జార్జ్ మరియన్) ఓ బడిపంతులు. అతని రూపం కారణంగా అందరూ ‘గుర్రం గుడ్డు’ అంటూ ఆటపట్టిస్తుంటారు. ఆ మాటలను పట్టించుకోకుండా అతను తన పని తాను చేసుకు వెళుతుంటాడు. తనని ఏ అమ్మాయి ప్రేమించకపోవడానికి .. పెళ్లి చేసుకుంటానని ముందుకు రాకపోవడానికి తన తండ్రియే కారణమని హ్యాపీరాజ్ భావిస్తాడు. ఈ సమస్య నుంచి తాను గట్టెక్కాలంటే, తన తండ్రి ఎవరనేది తెలియని చోటుకు వెళ్లాలని నిర్ణయించుకుంటాడు. అలా బెంగుళూర్ వెళ్లిన హ్యాపీరాజ్, అక్కడ ఒక సంస్థలో జాబ్ సంపాదిస్తాడు. తన టాలెంట్ తో ఎదుగుతూ, ‘కావ్య’ (గౌరీప్రియ)ను ముగ్గులోకి దింపుతాడు. కావ్య తండ్రి రాజీవ్ (అబ్బాస్) శ్రీమంతుడు. హ్యాపీరాజ్ టాలెంట్ గురించి తెలుసుకున్న రాజీవ్, తన కూతురును అతనికిచ్చి వివాహం చేయాలని నిర్ణయించుకుంటాడు. అతని పేరెంట్స్ ను పిలిపించమనీ .. పెళ్లి గురించి మాట్లాడదామని అంటాడు. దాంతో హ్యాపీరాజ్ అయోమయంలో పడతాడు. తన పేరెంట్స్ పల్లెటూరుకు చెందినవాళ్లు. సిటీ కల్చర్ గురించి పెద్దగా తెలియని వాళ్లు. ముఖ్యంగా తన తండ్రి రూపాన్ని చూసి రాజీవ్ వాళ్లు ఏమనుకుంటారోనని ఆందోళన చెందుతాడు. తన తండ్రి కారణంగా ఈ పెళ్లి సంబంధం కూడా చెడిపోవడం ఖాయమని భావిస్తాడు. రాజీవ్ .. కావ్య మాట కాదనలేక ఊరు నుంచి వాళ్లను రప్పిస్తాడు. అప్పుడు ఏం జరుగుతుంది ఆ సంఘటనతో కథ ఎలాంటి మలుపు తిరుగుతుంది? పెళ్లి విషయంలో హ్యాపీరాజ్ – కావ్యలకు ఎదురయ్యే సవాళ్లు ఎలాంటివి? అనేది కథ. కొంతమంది పిల్లలు తమ తల్లిదండ్రులు ఎవరనేది చెప్పుకోవడానికి సిగ్గుపడుతూ ఉంటారు. వీధుల్లో వాళ్లతో కలిసి నడవడానికి ఇబ్బందిపడుతూ ఉంటారు. తమ స్నేహితులకు వాళ్లను పరిచయం చేయడానికి నామోషీగా ఫీలవుతారు. వాళ్లకి దూరంగా ఎగరాలని ఆశపడతారు. అలాంటి ఆలోచనలతో పెరిగిన ఒక కొడుకు కథ ఇది. ఇక చాలామంది జీవితంలో కష్టపడే పైకొస్తారు. కానీ జీవితంలో సక్సెస్ అయిన తరువాత తమ మూలాలను మరిచిపోతారు. మోడ్రన్ కల్చర్ మోజులో బ్రతుకుతూ, దానికి దూరంగా బ్రతుకుతున్న వారిని చిన్నచూపు చూస్తుంటారు. డబ్బు ద్వారానే గౌరవం దక్కుతుందని భావిస్తారు .. డబ్బున్న వారితోనే స్నేహాన్ని కోరుకుంటూ ఉంటారు. ఉదయం నిద్రలేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునేంత వరకూ స్టేటస్ గురించి మాత్రమే ఆలోచించే ఒక తండ్రి కథ ఇది. విభిన్నమైన స్వభావాలు కలిగిన మనుషుల చుట్టూ దర్శకుడు ఈ కథను అల్లుకుంటూ వెళ్లాడు. పల్లెటూరు మనుషుల జీవన విధానాన్ని .. పట్నం మనుషుల లైఫ్ స్టైల్ ను అద్దంలో చూపించే ప్రయత్నం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు పల్లెల్లోనే మనుగడ కొనసాగిస్తున్నాయి. పట్నాల్లో అవి అవమానానికి గురవుతున్నాయనే విషయాన్ని ఆవిష్కరించిన తీరు బాగుంది.హీరో ఫ్యామిలీ అంతా పట్నానికి తరలిరావడం .. హీరోయిన్ ఫ్యామిలీ అంతా పల్లెటూరికి వెళ్లడం వంటి సందర్భాలు, అక్కడ నడిచిన సన్నివేశాలు మనసుకు హత్తుకుపోతాయి. ఈ క్రమంలో వచ్చే హీరో తండ్రి ఫ్లాష్ బ్యాక్, మరింత లోతుగా నాటుకుంటుంది. సమస్యను అర్థం చేసుకోవడమే పెద్దరికం .. దానిని పరిష్కరించడం కోసం తన ఇగోను సైతం పక్కన పెట్టడమే పెద్దరికం అంటూ సాగే సన్నివేశాలు ప్రేక్షకుల హృదయాలను బలంగా పట్టుకుంటాయి.డబ్బు .. చదువు .. అందమైన రూపం చూసి గౌరవించడం కరెక్టు కాదు. ఆదుకునే మనసు .. సాయం చేసే గుణం .. మానవత్వాన్ని కలిగి ఉండటమే నిజమైన మనిషి లక్షణమనే సన్నివేశాలు ఆలోచింపజేస్తాయి. పిల్లలు ఎదుగుతూ ఉంటే, తమ పిల్లలని చెప్పుకుని పేరెంట్స్ మురిసిపోతుంటారు. ఎంత ఎదిగినా తన తల్లిదండ్రులు ఎవరనేది గర్వంగా చెప్పుకోవడమే పిల్లల నిజమైన వ్యక్తిత్వానికి నిదర్శనమంటూ ఇచ్చిన సందేశం ఆకట్టుకుంటుంది.జీవీ ప్రకాశ్ కుమార్ .. గౌరీప్రియ నటన బాగుంది. చాలాకాలం తరువాత రీ ఎంట్రీ ఇచ్చిన అబ్బాస్ కీ , మంచి రోల్ పడిందనే చెప్పాలి. జార్జ్ మరియన్ పాత్ర ఈ సినిమా మొత్తానికి కీలకమని చెప్పాలి. ఆయన చేసిన చెప్పుకోదగిన పాత్రలలో ఇది ఒకటిగా నిలిచిపోతుంది. ఆయన నటన ఈ సినిమాకి హైలైట్ గా నిలుస్తుంది. మదన్ క్రిస్టోఫర్ ఫొటోగ్రఫీ .. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం .. సెల్వ ఎడిటింగ్ ఫరవాలేదు. లవ్ .. సున్నితమైన భావోద్వేగాలు .. కామెడీ .. తండ్రీకొడుకుల మధ్య సాగే ఎమోషన్స్ .. విలేజ్ – సిటీ నేపథ్యాలలో నడిచే బలమైన సన్నివేశాలు .. మనసును తడిచేసే క్లైమాక్స్ .. యూత్ కి అవసరమైన సందేశం కారణంగా ఈ సినిమా మంచి మార్కులు కొట్టేస్తుంది. ఫ్యామిలీతో కలిసి చూడదగిన కంటెంట్ అనే చెప్పాలి.

# సెన్సార్ పూర్తి చేసుకున్న సత్య ‘జెట్లీ’..

టాలీవుడ్ హాస్య నటుడు సత్య హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘జెట్లీ’ (జీవ్ ౯వవ) విడుదలకు సర్వం సిద్ధమైంది. ఈ చిత్రం మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతుండగా.. విభిన్నమైన కథాంశాలతో అలరించే దర్శకుడు రితేష్ రాణా తెరకెక్కించిన ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఖ/ూ సర్టిఫికేట్‌ను జారీ చేసింది. మరోవైపు ఈ సినిమా రన్‌టైం 2 గంటలుగా ఉండబోతున్నట్లు సమాచారం. సత్య ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. రియా సింఘా కథానాయికగా చేస్తోంది. వెన్నెల కిషోర్, హర్ష చెముడు, కబీర్ దుహాన్ సింగ్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. ‘మత్తు వదలరా’ ఫేమ్ రితేష్ రాణా తనదైన శైలిలో ఈ చిత్రాన్ని ఒక పవర్‌ప్యాక్డ్ కామెడీగా రూపొందించారు.




# నా పేరు కరసామి..

ధనుష్ రైతు పాత్రలో నటిస్తున్న పీరియాడిక్ డ్రామా ‘కర’. 1991 నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకురానుంది. మమితాబైజు కథానాయికగా నటిస్తున్నది. విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆర్‌స్టార్ లాజిస్టిక్స్ సంస్థలు తెలుగులో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నాయి. శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. ‘పాపమో, పుణ్యమో తను నాటింది తానే నరుక్కోవాలి, నేను నాటిన విత్తనం ఇప్పుడు కోత కొచ్చింది.అంతకంటే ముందు నామీద పడ్డ మచ్చని తుడిచేయాలి. నన్ను నమ్ముకున్న వారిని ముందుకు తీసుకెళ్లాలి..నా పేరు కరసామి..’ అనే వాయిస్ ఓవర్‌తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. గ్రామంలోని ఓ సమస్యను పరిష్కరించేందుకు కరసామి సిద్ధపడటం, ఈ క్రమంలో ఆయన ఎదుర్కొన్న అవరోధాలను ఆవిష్కరిస్తూ టీజర్ సాగింది. కె.ఎస్.రవికుమార్, కరుణాస్, జయరామ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ సంగీతాన్నందిస్తున్నారు.



# ‘నా పేరు కరసామి’..

## పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ధనుష్ ‘కర’ టీజర్ రిలీజ్




విలక్షణ నటుడు ధనుష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘కర’. విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా తెలుగు టీజర్‌ను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. ఏప్రిల్ 30న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ పతాకాలపై సిహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. టీజర్‌లో వినిపించిన డైలాగ్స్ సినిమా కథాంశాన్ని, హీరో పాత్ర తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి. “పంటో.. గడ్డో, పాపమో.. పుణ్యమో, తను నాటింది.. తనే నరుక్కోవాలి. నేను నాటిన విత్తనం ఇప్పుడు కోత కొచ్చింది. అంత కంటే ముందు నామీద పడ్డ మచ్చని తుడిచేయాలి. నన్ను నమ్ముకున్న వారిని ముందుకు తీసుకెళ్లాలి. నా పేరు కరసామి” అంటూ ధనుష్ చెప్పే సంభాషణలు ఆకట్టుకుంటున్నాయి. తనపై పడిన నిందను తుడిచివేసి, తన వారిని కాపాడుకునే ఓ యువకుడి ప్రయాణమే ఈ సినిమా అని టీజర్ చూస్తే అర్థమవుతోంది. టైటిల్ పాత్ర పోషిస్తున్న ధనుష్, ఇందులో పలు విభిన్న షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారు. ఒకవైపు సమస్యలతో సతమతమయ్యే యువకుడిగా, మరోవైపు ఎమోషన్స్‌ను అదుపులో పెట్టుకున్న పరిణతి చెందిన వ్యక్తిగా ఆయన నటనలో వేరియేషన్స్ ఆకట్టుకోనున్నాయి. కుష్మిత గణేష్ సమర్పణలో డాక్టర్ ఇషారి కె. గణేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ధనుష్ సరసన ‘ప్రేమలు’ ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన రాగా, తాజాగా విడుదలైన టీజర్‌తో సినిమాపై బజ్ మరింత పెరిగింది. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ జీవీ ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రధాన బలంగా నిలిచింది. థేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ విజువల్స్‌ను మరో స్థాయిలో నిలబెట్టింది. కె.ఎస్. రవికుమార్, కరుణాస్, జయరామ్, పృథ్వీ పాండియరాజన్, సూరజ్ వెంజరమూడు, ఎం.ఎస్. బాస్కర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించారు. త్వరలోనే చిత్ర ట్రైలర్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# ‘స్వయంభు’ కోసం కనీవినీ ఎరుగని సెట్లు..

## కూల్చివేయడానికే 100 అడుగుల వంతెన!

నిఖిల్ సిద్దార్థ హీరోగా నటిస్తున్న భారీ చిత్రం ‘స్వయంభు’ కోసం కనీవినీ ఎరుగని రీతిలో భారీ సెట్లు నిర్మించినట్లు దర్శకుడు భరత్ కృష్ణమాచారి వెల్లడించారు. ఈ సినిమా కోసం మూడు విభిన్నమైన, భారీ ప్రపంచాలను సృష్టించామని, ఇందుకోసం నెలల తరబడి శ్రమించామని ఆయన తెలిపారు. దర్శకుడు భరత్ కృష్ణమాచారి మాట్లాడుతూ, “స్వయంభు కోసం మేము ప్రధానంగా మూడు వేర్వేరు ప్రాంతాల్లో, మూడు విభిన్నమైన ప్రపంచాలను నిర్మించాలనుకున్నాం. అందులో మొదటిది హైదరాబాద్‌లోని జానవాడలో ఏర్పాటు చేశాం. అక్కడ దాదాపు 6 నుంచి 8 ఎకరాల భూమిని లీజుకు తీసుకుని, పూర్తిగా కొత్తగా ఒక గ్రామాన్ని నిర్మించాం. ప్రతి విషయంలోనూ సహజత్వం ఉట్టిపడాలనే ఉద్దేశంతో, వివరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. ఈ ఒక్క సెట్ నిర్మాణం పూర్తి చేయడానికి మాకు దాదాపు 40 నుంచి 45 రోజులు పట్టింది” అని వివరించారు. ఆయన ఇంకా కొనసాగిస్తూ, “ఇక రెండవ ప్రపంచాన్ని కథానాయిక పాత్రకు సంబంధించిన కథనం కోసం రూపొందించాం. మొదటి విలేజ్ సెట్‌ను ఆధారం చేసుకుని, దానిని పూర్తిగా పునరుద్ధరించి, కొత్త హంగులతో తీర్చిదిద్దాం. ఇది పూర్తిగా భిన్నమైన గుర్తింపుతో కనిపించినప్పటికీ, సినిమా మొత్తం విజువల్ లాంగ్వేజ్‌కు కట్టుబడి ఉండేలా జాగ్రత్త పడ్డాం” అని తెలిపారు. “మూడవది, అత్యంత ప్రతిష్టాత్మకమైన వరల్డ్ క్లైమాక్స్. దీని చిత్రీకరణ కోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో దాదాపు 70 నుంచి 80 రోజులు గడిపాం. ఇక్కడ చాలా పెద్ద స్థాయిలో ఇండోర్ సెట్లను నిర్మించాం. ఇందులో రెండు భారీ వంతెనలు కూడా ఉన్నాయి. ?

ముఖ్యంగా, వాటిలో ఒక వంతెనను కేవలం కూల్చివేయడానికే ప్రత్యేకంగా నిర్మించాం” అని భరత్ కృష్ణమాచారి వెల్లడించారు. “కూల్చివేత కోసం నిర్మించిన ఈ బ్రిడ్జి సుమారు 11 నుంచి 12 అడుగుల వెడల్పు, దాదాపు 100 అడుగుల పొడవు ఉంటుంది. దీనిని బ్లూమ్యాట్ టెక్నిక్స్ ఉపయోగించి చిత్రీకరించాం. దీనితో పాటు, స్టూడియోలోని అతిపెద్ద ఫ్లోర్లలో ఒకదానిపై, ఒక పెద్ద పర్వతం సెట్‌ను, దానికి దారిని కూడా నిర్మించాం. మేము ఊహించిన స్థాయిలో, తీవ్రతతో క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించడానికి ఈ సెట్లు ఎంతగానో దోహదపడ్డాయి” అని ఆయన తెలిపారు. పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఈ వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# మెక్సికో వీధుల్లో ‘వారణాసి’..

భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కలయికలో రూపుదిద్దుకుంటున్న భారీ బడ్జెట్ చిత్రం ‘వారణాసి’. ఈ చిత్రం తాజాగా మెక్సికో సిటీలో జరుగుతున్న అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ ‘జజశూ వీశ 2026 కామిక్ కాన్‌లో సందడి చేసింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో ప్రదర్శించిన ఫస్ట్ గ్లింప్స్ చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు ఫిదా అయ్యారు.ఇక ఈ వేడుకకు రాజమౌళి స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఆయన పంపిన ప్రత్యేక వీడియో సందేశం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. మెక్సికో అభిమానులందరికీ నమస్కారం! ‘వారణాసి’ కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. అదొక అద్భుతమైన సాహసయాత్ర. భారతీయ పురాణ గాథలను (మైథాలజీ), ప్రపంచస్థాయి యాక్షన్‌తో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అని రాజమౌళి పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో మహేశ్ బాబును రాజమౌళి చూపిస్తున్న విధానంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచ ప్రేక్షకులు మునుపెన్నడూ చూడని ఒక కొత్త మహేశ్‌ను ఈ సినిమాలో చూస్తారు అని జక్కన్న భరోసా ఇవ్వడం గమనార్హం. గ్లింప్స్‌లో మహేశ్ బాబు పొడవాటి జుట్టు, రఫ్ గడ్డంతో చాలా కరుకుగా కనిపించారు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో షూట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని అక్కడి ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.




Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com